సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం । 25 । సెప్టెంబర్ । 2022

మహిళా ఆర్థిక సాధికారతే సీఎం లక్ష్యం



మహిళా ఆర్థిక సాధికారతే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలుచేస్తున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి చెప్పారు. వైఎస్సార్ చేయూత నిధుల విడుదల సందర్భంగా జి.మాడుగులలో సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు.

IIలో

పర్యాటక ప్రాంతాలకు సందర్శకుల తాకిడి

IIలో



న్యూస్‌రీల్

ఎన్‌హెచ్ నిర్మాణంతో మెరుగైన రవాణా సౌకర్యం

అరకు ఎంపీ గొడ్డేటి మాధవి



సాక్షి,పాడేరు: రాజమండ్రి నుంచి విజయనగరం వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారితో ఏజెన్సీ వాసులకు మెరుగైన రవాణాసౌకర్యం అందుబాటులోకి వస్తుందని అరకు ఎంపీ గొడ్డేటి మాధవి శనివారం పేర్కొన్నారు. ఇప్పటికే పాడేరు–అరకులోయ ప్రాంతాల మధ్య రెండు లైన్ల జాతీయ రహదారి నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని, తాజాగా రూ.568.12 కోట్లతో రంపచోడవరం నుంచి కొయ్యూరు వరకు రోడ్డు నిర్మాణానికి రెండు రోజుల క్రితం రాజమహేంద్రవరంలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో తాను కూడా పాల్గొన్నానని తెలిపారు. రాజమహేంద్రవరం నుంచి విజయనగరం వరకు 516ఇ జాతీయ రహదారి నిర్మాణానికి 2017లోనే కేంద్రం అనుమతిచ్చినప్పటికీ అప్పటి టీడీపీ ప్రభుత్వం చేతకాని తనంతో ఉపయోగించుకోలేకపోయిందని ఎంపీ తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ జాతీయ రహదారి నిర్మాణానికి అన్ని విధాల సహకరించారని, భూముల సేకరణలో కూడా ప్రభుత్వ యంత్రాంగం చురుగ్గా పనిచేసిందన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో అరకు పార్లమెంట్ పరిధిలోని పెద్ద ఎత్తున రోడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయని ఆమె తెలిపారు.

ఎం.నిట్టాపుట్టు ఎఫ్‌పీవోకు జాతీయ అవార్డు



కర్ణాటక వ్యవసాయశాఖ మంత్రి నుంచి అవార్డు పొందుతున్న సీఈవో గంగరాజు

సాక్షి,పాడేరు : ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తూనే ఆయా ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం, గిట్టుబాటు ధర కల్పిస్తున్న ఎం.నిట్టాపుట్టు ఎఫ్‌పీవోకు జాతీయ అవార్డు లభించింది. జి.మాడుగుల మండలం ఎం.నిట్టాపుట్టు గిరిజన రైతు ఉత్పత్తిదారుల సంఘానికి ఉత్తమ ఎఫ్‌పీవోగా జైవిక్ ఇండియా సంస్థ 2022 సంవత్సరానికి అవార్డు ప్రకటించింది. ఆగ్రాలో శనివారం జరిగిన కార్యక్రమంలో కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి బి.సి.పాటిల్ చేతుల మీదుగా ఎం.నిట్టాపుట్టు ఎఫ్‌పీవో సీఈవో పరదాని గంగరాజు ఈ అవార్డును స్వీకరించారు.

గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా



మారేడుమిల్లి స్టేషన్‌లో రికార్డు పరిశీలిస్తున్న ఎస్పీ సతీష్ కుమార్

మారేడుమిల్లి : గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. మారేడుమిల్లి,గుర్తేడు పోలీస్ స్టేషన్లను శనివారం ఆయన తనిఖీచేశారు. రికార్డులను పరిశీలించి, క్రైం రేటు ఏ విధంగా ఉందో ఆరాతీశారు. స్టేషన్లపరిసరాలను, భద్రతా చర్యలను, సిబ్బంది క్వాటర్స్‌ను పరిశీ లించా రు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించి, గంజాయిని పట్టుకుంటున్నట్టు చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

రాష్ట్రానికి విశాఖే దిక్సూచి

- ఇక్కడ పరిపాలన రాజధానితో అన్ని రంగాల్లో ముందడుగు
- దేశంలోని టాప్–10 నగరాల్లో విశాఖ ఒకటి
- క్రోనీ క్యాపిటలిజం తలపించేలా అమరావతి
- పార్టీలకతీతంగా అందరూ ఏకమవ్వాల్సిన సమయమిది
- మేధావులు, యువత, ఉద్యోగ, విద్యార్థి సంఘాలు ఉత్తరాంధ్ర గొంతు వినిపించాలి
- 'సాక్షి'తో ఉత్తరాంధ్ర మేధావుల జేఏసీ కన్వీనర్ ప్రొఫెసర్ విజయకుమార్



సాక్షి, విశాఖపట్నం: 'రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు తమ స్వలాభం కోసం అమాయక రైతులను పావులుగా వాడుకుని ప్రాంతాల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారు.. క్రోనీ క్యాపిటలిజంను తలపించేలా అమరావతిలో భూములను కాపాడుకోవడం కోసం చంద్రబాబు అమాయక రైతులను పావులుగా వాడుకుంటున్నారు.. పరిపాలన వికేంద్రీకరణను రాష్ట్రంలోని మేధావులంతా స్వాగతిస్తున్నారు.. విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేయడం వల్ల రానున్న కాలంలో యువతకు మరిన్ని ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించి రాష్ట్ర భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుంది.' అని ఉత్తరాంధ్ర మేధావుల జేఏసీ కన్వీనర్ ప్రొఫెసర్ విజయకుమార్ అన్నారు. మూడు రాజధానుల అంశంపై శనివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు.

క్రోనీ క్యాపిటలిజం అంటే..

ఏదైతే మనసులో ఉంటుందో.. దాన్నే అటూ.. ఇటూగా మార్చి ప్రజలను మభ్యపెట్టి చివరికి సరైన నిర్ణయంగా వెల్లడిస్తారు. దీనినే క్రోనీ క్యాపిటలిజం అంటారు. ఇండోనేషియా, దక్షిణ కొరియా, థాయిలాండ్, మెక్సికో లాంటి దేశాల్లో ఇలా రాజకీయ, వ్యాపారవేత్తలు ఒక ప్రణాళిక ప్రకారం అక్కడ ప్రజలను మభ్యపెట్టి చీకటి మార్గంలో అక్రమార్జన, సంపాదన చేసుకుంటుంటారు. రాష్ట్రం విడిపోయి రాజధాని లేని సమయంలో అనుభవజ్ఞుడైన చంద్రబాబు చేతిలో ప్రజలు రాష్ట్రాన్ని పెట్టారు. నూజివీడు అని ఒకసారి.. మంగళగిరి అని మరోసారి... దొనకొండ అని మీడియాల ద్వారా లీకులిస్తూ... ఎక్కడైతే రాజధానిని ఏర్పాటు చేయాలనుకున్నారో ఆ ప్రాంతం చుట్టూ తన బినామీలు, తన పార్టీ నేతలు, ఇతర వ్యాపారస్తులతో కమీషన్ల వారీగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకున్నారు. ఇలా ప్రజలను మభ్యపెట్టి చివరికి అమరావతిని రాజధానిగా ప్రకటించారు. అక్కడ ముందుగా రైతుల నుంచి తక్కువ ధరలకే భూములు కొనుగోలు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు, చంద్రబాబు బినామీలు ఇప్పుడు రైతుల పాదయాత్ర పేరిట రాష్ట్రాన్నే నాశనం చేస్తున్నారు.

వాంఛూ కమిటీ విశాఖను రాజధాని చేయాలని చెప్పింది

మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని అమరజీవి పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష చేసి ప్రాణాలను త్యాగం చేశారు. అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు 1952లో రాజస్థాన్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి కైలాసనాథ్ వాంఛూ కమిటీని ఏర్పాటుచేశారు. ఆ కమిటీ కర్నూల్ రాజధానిగా, గుంటూరులో హైకోర్టు, విశాఖను తాత్కాలిక రాజధానిగా ప్రతిపాదన చేసింది.

తక్కువ ఖర్చుతోనే టాప్ నగరంగా విశాఖ

మద్రాసు రాష్ట్రంలో ఉన్నప్పుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు రాష్ట్ర ఆదాయమంతా రాజధానిలపైనే వెచ్చించడం కారణంగా ప్రస్తుతం నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని లేక రోడ్డున పడిన పరిస్థితి ఏర్పడింది. గతంలో శ్రీకృష్ణ కమిటీ, శివరామకృష్ణ, జి.ఎస్.రావు కమిటీలు ఏకీకృత రాజధాని వద్దనే చెప్పాయి. ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పరిగణనలోకి తీసుకుంటే అతి తక్కువ ఖర్చుతో రాజధానిని ఏర్పాటు చేసుకోవాలి. అతి తక్కువ ఖర్చుతో అన్ని మౌలిక వసతులున్న విశాఖ నగరాన్ని దేశంలోనే టాప్ నగరాల్లో ఒకటిగా అభివృద్ధి చేసుకోవచ్చు. ప్రస్తుతం విశాఖ నగరం దేశంలోనే 10వ అతి సంపన్న నగరాల్లో ఒకటిగా ఉంది.

రాజకీయాలకతీతంగా గొంతు వినిపించాలి

రాజకీయాలకతీతంగా ఆదివారం మూడు రాజధానులపై రౌండ్‌టేబుల్ సమావేశం జరగనుంది. ఆ సమావేశానికి ఉత్తరాంధ్ర మేధావుల జేఏసీ కన్వీనర్‌గా తాను హాజరవుతున్నాను. రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం చాలా మంచి నిర్ణయం. ఉత్తరాంధ్రలో మేధావులు, యువత, ఉద్యోగ, విద్యార్థి సంఘాలంతా ముందుకు వచ్చి తమ గొంతు వినిపించకపోతే... రానున్న తరాల వారికి, మన ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం చేసినవారిగా మిగిలిపోతాం. దశాబ్దాల కాలంగా వెనుకబాటుకు గురవుతున్న ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి ముందడుగు వేయాలి.

ప్రాంతాల మధ్య విద్వేషాలు సరికాదు

రైతుల ముసుగులో అమరావతి పేరిట చేపడుతున్న 'అమరావతి–అరసవల్లి' పాదయాత్ర రాష్ట్రంలో మూడు ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతుంది. రాజకీయాలకతీతంగా ఉత్తరాంధ్ర మేధావులు దీన్ని వ్యతిరేకించాలి. లేదంటే ఉత్తరాంధ్రలో పుట్టి ఈ ప్రాంతానికి అన్యాయం చేసినవారమవుతాం. అమరావతి రాజధానిగా వద్దనడం లేదు.. అమరావతితో పాటు విశాఖ, కర్నూల్‌ను రాజధానులుగా ప్రకటించడం స్వాగతించాల్సిన అంశంగా తామంతా భావిస్తున్నాం. విశాఖను పరిపాలన రాజధానిగా చేసి ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వం సంకల్పాన్ని మనం స్వాగతించాల్సిందే.

నేడు ఉత్తరాంధ్ర మేధావుల సదస్సు

సాక్షి, విశాఖపట్నం: మూడు రాజధానులకు మద్దతుగా ఉత్తరాంధ్ర మేధావుల సదస్సు ఆదివారం ఉదయం 10 గంటలకు గాదిరాజు ప్యాలెస్‌లో జరగనుంది. ఈ సదస్సుకు ఉత్తరాంధ్రలోని మేధావులు, విద్యావేత్తలు, జేఏసీ నాయకులు, ఎన్జీవోలు,రిటైర్డ్ వీసీలు, ఉపాధ్యాయ సంఘాలు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు, కార్మిక సంఘాలు,న్యాయవాదులు, వివిధ ఉద్యోగ, విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, డాక్టర్ల సంఘాలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, బార్ కౌన్సిల్ సభ్యులు, జర్నలిస్టులు, ఉత్తరాంధ్ర రక్షణ వేదిక నేతలు పాల్గొని తమగొంతు వినిపించనున్నారు. వారితో పాటు డిప్యూటీ సీఎంలు బూడి ముత్యాలనాయుడు, పీడికరాజన్నదొర, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌లతో పాటు వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు హాజరుకానున్నారు.

వికేంద్రీకరణతోనే సమగ్రాభివృద్ధి

వేదికను పరిశీలించిన మంత్రి గుడివాడ, మాజీ మంత్రి ముత్తంశెట్టి

సాక్షి, విశాఖపట్నం: అధికార వికేంద్రీకరణతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి జరగనుందని పరిశ్రమల ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. గాదిరాజు ప్యాలెస్‌లో మూడు రాజధానులకు మద్దతుగా ఆదివారం జరగనున్న మేధావుల సదస్సు ఏర్పాట్లను మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సదస్సుకు ఉత్తరాంధ్రలోని మేధావులు, వివిధ పార్టీల నేతలు, ఉద్యోగ, విద్యార్థి సంఘాల నేతలను ఆహ్వానించామని పేర్కొన్నారు. రాజకీయ ఎజెండాతో చేపడుతున్న రైతుయాత్రలను ఉత్తరాంధ్రలో ఉన్న మేధావులంతా ఏకీకృతమై అడ్డుకోవాలని పిలుపునిచ్చారన్నారు. కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, మాజీ ఎమ్మెల్యే ఎస్.ఎ.రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సు ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి అమర్‌నాథ్, ఎమ్మెల్యే ముత్తంశెట్టి

రోగులకు సకాలంలో వైద్య సేవలు

కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం



ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్

రంపచోడవరం: మారుమూల ప్రాంతాల నుంచి ఆస్పత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందజేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్యాధికారులను ఆదేశించారు. రంపచోడవరం ఏరియా ఆస్పత్రిని శనివారం పీవో సూరజ్‌గనోరేతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రికి కావాల్సిన వైద్య పరికరాలు, రక్తపరీక్షలకు సంబంధించిన పరికరాలు, భవన మరమ్మతులు గురించి ఆరా తీశారు. అనంతరం మరుగుదొడ్లు, వార్డులు, బెడ్స్, రక్త పరీక్ష కేంద్రాలు, ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రులకు వచ్చే రోగులకు వెంటనే వైద్య పరీక్షలు చేసి మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ప్రతీ నెలా ఆస్పత్రికి ఎంత మంది గర్భిణులు పరీక్షలు కోసం వస్తున్నారు, ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయి, ఇక్కడి నుంచి రాజమహేంద్రవరం, కాకినాడ ఆస్పత్రులకు ఎంత మంది రోగులను రిఫర్ చేస్తున్నారు, ఎన్ని అంబులెన్స్‌లు ఉన్నాయి, వంటి వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ,మలేరియా రక్త పరీక్షలకు కావాల్సిన కిట్స్ కొనుగోలు చేసేందుకు ప్రతీ నెలా రూ.50 వేలు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. త్రీఫేజ్ విద్యుత్ సరఫరా ఏర్పాటు, ఆస్పత్రికి అవసరమైన వైద్య పరికరాలు కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.ఆస్పత్రికి సంబంధించిన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావలన్నారు. ఏజెన్సీలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆరోగ్య మిత్రలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆస్పత్రి ఇన్‌చార్జ్ కల్పన, వైద్యులు శ్రీనివాసరావు, రాములు, జోత్స్న శ్రీవల్లి, ప్రేమ్‌కుమార్, కిరణ్‌దుర్గాప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్‌లు!

- ఆదాయం మెరుగుకు చర్యలు
- ఏడాదిలో రూ.కోట్ల అభివృద్ధి పనులు
- 50 మందికి కారుణ్య నియామకాలు
- జెడ్పీ స్కూళ్ల విద్యార్థినులకు బోధన సామగ్రి, శానిటైజర్లు
- మీడియాతో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర



సాక్షి, విశాఖపట్నం: జిల్లా పరిషత్‌కు చెందిన స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్‌లతో పాటు కల్యాణ మండపాలను నిర్మించనున్నట్టు జెడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర తెలిపారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో జెడ్పీకి 290 ఆస్తులు, రూరల్, అర్బన్ ప్రాంతాల్లో స్థలాలున్నాయని చెప్పారు. వీటిలో షాపింగ్ కాంప్లెక్స్‌లకు అనువైన స్థలాలను గుర్తిస్తున్నామన్నారు. వీటి ఏర్పాటు ద్వారా ఆదాయం మెరుగవుతుందన్నారు. జిల్లా పరిషత్ స్థలాలు, ఆస్తులు ఆక్రమణలకు గురికాకుండా, అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆమె శనివారం తనచాంబర్‌లో మీడియాతో మాట్లాడారు. ఏడాదిలో ఉమ్మడి విశాఖ జిల్లాలో 23 శాతం సాధారణ నిధుల పద్దు నుంచి 82 పనులకు రూ.2.82 కోట్లు, 12 శాతం తాగునీటి పద్దు నుంచి 128 పనులకు రూ.1.44 కోట్లు, 15 శాతం స్త్రీ, శిశు సంక్షేమ పద్దు నుంచి 104 పనులకు రూ.2.76 కోట్లు, 15 శాతం ఎస్సీ సంక్షేమ పద్దు నుంచి 93 పనులకు రూ.3.10 కోట్లు, 6 శాతం ఎస్టీ సంక్షేమ పద్దు నుంచి 73 పనులకు రూ.1.69 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 38పనులకు రూ.1.45 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. వీటిలో 131 పనులకు రూ.2.30 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులతో 43 పనులకు రూ.28.05కోట్లు మంజూరయ్యాయన్నా రు. జెడ్పీటీసీలకు రూ.12 కోట్ల విలువైన పనులు అప్పగించామని, మరో రూ.కోటి విలువచేసే పనులు కేటాయిస్తామని చెప్పారు. జెడ్పీటీసీల పదవీకాలం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం విశాఖ జెడ్పీ సమావేశ మందిరంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. కాగా గోపాలపట్నం జెడ్పీ హైస్కూలు గోడ కూల్చివేత బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

కారుణ్య నియామకాలు.. పదోన్నతులు

ఈ ఏడాది కాలంలో జెడ్పీలో 30 మంది సబార్డినేట్, ఐదుగురు జూనియర్ అసిస్టెంట్లుగా కారుణ్య నియామకాలు చేపట్టామని, నేడో, రేపో మరో 15 మంది నియామకాలు జరుపుతామని చైర్‌పర్సన్ సుభద్ర తెలిపారు. అలాగే 13 మందికి సీనియర్ అసిస్టెంట్లుగా, ఏడుగురికి జూనియర్ అసిస్టెంట్లుగా, నలుగురిని టైపిస్టులుగా, ఎనిమిది మందికి రికార్డు అసిస్టెంట్లుగా, ఎనిమిది మందికి ఆఫీసు సబార్డినేట్లుగా పదోన్నతి కల్పించామని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో అల్లూరి సీతారామరాజు జిల్లాలో అన్ని మండలాలకు రెగ్యులర్ ఎంపీడీవోల నియామకం చేపట్టామన్నారు. జెడ్పీ హైస్కూళ్లలో 8,9,10తరగతుల విద్యార్థినులకు బోధన సామగ్రి, శానిటైజర్లను సమకూరుస్తామని ఆమె తెలిపారు.

పర్యాటకంగా వంజంగి అభివృద్ధి

ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ

సాక్షి,పాడేరు: వంజంగి హిల్స్ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసి, సందర్శకులకు సౌకర్యాలు కల్పించనున్నట్టు ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ తెలిపారు. వంజంగి హిల్స్ ప్రాంతాన్ని శనివారం పీవో సందర్శించారు. ఇక్కడ చేపట్టవలసిన అభివృద్ధి పనులపై పలు శాఖల అధికారులు, స్థానిక గిరిజనులతో మాట్లాడారు. అనంతరం వంజంగి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వంజంగి, లగిశపల్లి, కాడెలి సర్పంచులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిపైనా ఉందన్నారు. స్థానిక గిరిజనులతో ఏర్పాటు చేసే సొసైటీ ఆధ్వర్యంలో వంజంగిని సందర్శించేందుకు పర్యాటకులను అనుమతిస్తామన్నారు. రాత్రి వేళ పర్యాటకులు రావడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్న దృష్ట్యా ప్రతిరోజు వేకువజామున 4గంటల నుంచి మాత్రమే ప్రవేశం కల్పిస్తామని పీవో తెలిపారు. హిల్స్ వద్ద ప్లాస్టిక్, మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తామని, వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాన్ని కేటాయిస్తామని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామన్నారు.

వంజంగి, బోనంగమ్మ శిఖర ప్రాంతాల్లో పర్యాటకులకు రక్షిత మంచినీటి సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. వంజంగి పర్యాటక ప్రాంతం ద్వారా వచ్చే ఆదాయంలో నిర్వహణ వ్యయం పోను మిగిలిన మొత్తాన్ని వంజంగి, లగిశపల్లి, కాడెలి పంచాయతీలకు కేటాయిస్తామని పీవో తెలిపారు. కొత్తపల్లి జలపాతాన్ని పూర్తిగా ఐటీడీఏ ఆధీనంలోకి తీసుకుని, స్థానిక యువతకు జీతాలు చెల్లిస్తున్నామని పీవో తెలిపారు.

ఈ సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ ఈఈ డి.వి.ఆర్.ఎం.రాజు, అరకు మ్యూజియం మేనేజర్ మురళి, ఇన్‌చార్జి తహసీల్దార్ వి.త్రినాథరావు, ఫారెస్టు రేంజ్ అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో సాయి నవీన్, లగిశపల్లి, వంజంగి, కాడెలి సర్పంచులు లకే పార్వతమ్మ, వి.బొంజుబాబు, వి.బసవన్నదొర, ఎంపీటీసీ ఎల్.రామకృష్ణ పాత్రుడు, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యం

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ తెలిపారు. శనివారం ఆయన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐటీడీఏ ద్వారా గిరిజన విద్యార్థులకు ఉచితంగా సివిల్స్ శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. అనంతరం 650 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



వంజంగి అభివృద్ధిపై అధికారులతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ

నీవు లేక.. నేను లేను !

- భార్య మరణంతో భర్త ఆత్మహత్య
- రేగళ్లలో విషాదం





మృతి చెందిన చందో, సత్యనారాయణ (ఫైల్)

చింతపల్లి : భార్య మరణాన్ని తట్టుకోలేక ఓ భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మండలంలోని బెన్నవరం పంచాయతీ రేగళ్లలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పాలిక సత్యనారాయణ(45) అదే గ్రామానికి చెందిన చందోకు 25 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వ్యవసాయ కుటుంబానికి చెందిన వీరు ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. వీరికి నలుగురు సంతానం. పెద్ద కుమార్తె సురేఖ(22)కు వివాహం అయింది. మిగిలిన పిల్లలు సూర్రాజు(19), చిన్నారి (17), కిరణ్(17) కుటుంబ పోషణలో భాగస్వాములుగా ఉంటూ చదువుకుంటున్నారు. కొద్దిరోజులుగా చందో ఆరోగ్యం బాగా లేకపోవడంతో భర్త పలు ఆస్పత్రులకు తీసుకువెళ్లాడు. గురువారం ఆమె మృతి చెందడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. భార్యకు అంత్యక్రియలు నిర్వహించిన మరుసటి రోజు శుక్రవారం పురుగు మందు తాగి ఆత్యహత్యా యత్నం చేశాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతనిని 108 వాహనంలో లోతుగెడ్డ పీహెచ్‌సీకి తరలించగా అక్కడ నుంచి నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స అనంతరం విశాఖపట్నం కేజీహెచ్‌కు పంపారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి ఆయన మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది.

Education

■ Open 10th ఓపెన్ సిట్టింగ్ Inter, Degree (All), PG (All), BBA, BCA, B.Li.Sc, MBA, MCA, M.Li.Sc, Diploma, B.Tech, M.Tech, Pharmacy, B.Ed, M.Ed, UGC. అప్రూవ్డ్ యూనివర్సిటీల నుండి మరియు AU Degree, PG ఓపెన్ సిట్టింగ్ (Lateral entry), 100% Result. Ph : 83417 74299 [V-770441]

■ Distance / Online Degree, PG, MBA Admissions started in Govt Univ. Onesitting Inter / Degree with Pass Guarantee Also Available. Ph : 76720 08595 [V-791853]

■ MBBS, Dental, BHMS, BAMS And Paramedical Seats available in India and Abroad at Very Low Fees. For Details. Cont : 79972 96796 [V-791854]

■ Nagarjuna Universityలో Online Degree, PG, PG Diploma Admissions జరుగుచున్నవి. Eligible for all Govt jobs. Last Date to Join 30th Sept. Ph : 79972 96796 [V-9696]

■ ఇంటర్ ఫెయిలా? చింతించవద్దు – ఇంటర్‌తో పాటు BBA / B.Sc. - Agriculture మొ॥ డిగ్రీ కోర్సులు చేయు అవకాశం – వివరాలకు సంప్ర : 90524 11341 [V- 1488]

■ డిగ్రీ, PG, MBA, MCA, డిగ్రీ రెగ్యులర్ చదివిన డిస్‌కంటిన్యూ లేదా ఫెయిలైన సబ్జెక్ట్స్ A.U. డిస్టెన్స్ ద్వారా ఒకే సం॥ పూర్తి చేసుకొనే అవకాశం. 10th, ఇంటర్, ఓపెన్‌సిట్టింగ్ 100% పాస్. ఫోన్ : 77801 72539, 98852 21640 [V- 5241]

■ ONE SITTING : 10th, 12th, B.A, B.Com, PG, B.Tech., M.Tech., Nursing, Pharmacy, MBA, MCA, all Courses from Recognised Universities ✆ : 73383 76874 [R-807]

బ్యూటీషియన్స్ కోర్సు నేర్పబడును

■ కేవలం 3000/– రూలకే బ్యూటీషియన్ కోర్సు నేర్పించబడును. మొదటి 30 మందికి మాత్రమే అవకాశం. వివరాలకు : 84658 18909 [V-770442]

HOME TUTIONS

■ S.S.HOme Tutions LKG - PG SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, + 1, +2), Dip & B.Tech (all Bran). Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 3183]

TUTIONS

■ BE / B.Tech / Polytechnic / B.Sc, M.CA, MBA, inter, B.Com, CBSE Accounts Tuitions & Computer C, C++, Java, Python Spoken English, Hindi. Ph : 93979 55328 [V-918]

TUTIONS CENTER

■ జనని హోమ్ ట్యూషన్ కన్సల్టెన్సీ 1వ తరగతి నుండి బిటెక్ వరకు ఆఫ్‌లైన్ మరియు ఆన్‌లైన్ క్లాసులు అందుబాటులో ఉన్నాయి. ఎంవీపీ సెక్టార్-9లో ట్యూషన్ సెంటర్ కలదు. మరియు ట్యూటర్స్ కూడా కావలెను. ఫోన్ : 80745 25281 [V-791818]

Goods

SECOND SALE

■ Midhun Agency All Wood Old Furniture AC's Fridge, Invertor Batteries UPS, Motors' Old Iron Scrap Buying. Ph : 63097 45364 [V- 791779]

Real Estate

■ ఇల్లు, సైట్, పొలాలు ఏదైనా గొడవలులో వున్న, కోర్టు కేసులు వున్న, ఎలాంటి సమస్యలు వున్న కొనబడును. Loan చేయబడును. ప్రోపర్టి ఎస్ క్వెయరి. ఫోన్ : 96663 47777 [V-791845]

■ 150 గజాలులో ఇల్లు అమ్మకమునకు కలదు. VUDA Park దగ్గర East Point Colony & 100 గజాల ఖాళీ సైట్ అమ్మకమునకు కలదు. అక్కయ్యపాలెం హైవే ప్రక్కన. ఫోన్ : 96663 47777 [V-791845]

COMMERCIAL SPACE FOR SALE

■ Diamond park Dondaparthy Road నందు South Facing Commercieal బిల్డింగ్ అమ్మకం కలదు. ఫోన్ : 88972 83810, 94405 48219 [V-953]

CONSTRUCTIONS

■ ఇంజనీరింగ్ ప్లాన్‌తో Good Looking Elevationతో Quality Materielతో Materiel Contract చేయబడును. బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు. ఫోన్ : 83099 98454, 86390 20272 [V-791783]

FLAT FOR SALE

■ 1650 Sft East Facing G+2 1 k.m From Pendurthi 40 feet Road. Cont : 80740 10807, 63025 96971 [V-791228]

■ New 3 BHK & 2 BHK Flats 3 BHK- 300 Mtrs. - R.K.Hospital 2 BHK - 1km - CMR Central Chinna Gantyada, Gajuwaka. Ph : 89779 99861, 95507 92290 [V- 1464]

■ Flats For Sale : East & West Facing, MVP Colony, Vishakapatnam A.P. Call: 9059182455 [H-783227]

■ Ready to Occupy E&W 2 Bed New Flats with Ceiling Kitchen Cabinets Geysers in Bathrooms Nr Ushodaya Jn MVP Colony. 9059182455 [H-783557]

■ Siripuram నందు 2868 Sft East Facing Seaview Luxury Flats అమ్మకమునకు కలవు. ఫోన్ : 88972 83810, 94405 48219 [V-954]

■ 3 BHK 1750 Sft N/F Flats Nr Saradapetam, Chinnamusidiwada Each Floor 1 Flat 5 Floors, UDS 53.5 Sq.y 60 ft Road. Ph : 79952 23333, 98853 16173 [V-946]

■ 610 Sft Deluxe Flat For Sale Under Construction, MVP Ushodaya Junction. Ph : 70938 18454, 86390 20272 [V-791782]

■ 900 Sft 2 BHK, N/S facing Carparking, Sheelanagar, Venkateswara Colony, NH-5 to 200 mts, Ready to Move New Flats. Cont : 73306 75464, 91336 49558 [V-1175]

■ సుజాతనగర్ BRTS మెయిన్‌రోడ్ నుండి 1 కి.మీ.లో అండర్ కన్‌స్ట్రక్షన్‌లో ఉన్న 850 E/F, 815 N/F, 685 E/F Sft ఫ్లాట్స్ అమ్మకం. సంప్ర : 92463 22234, 80197 32899 [V-1177]

■ కార్మిక, గ్రామిక, పర్యాటక, పారిశ్రామిక, వ్యాపార, సైనిక రంగాలలో అభివృద్ధి చెందుతున్న అచ్యుతాపురం జంక్షన్‌కి అతి దగ్గరలో 18 లక్షలకే 1000 Sft. 2 BHK అపార్ట్‌మెంటు ఫ్లాట్ కలదు. ఫోన్ : 98667 70388 [V-770439]

■ 3 BHK 1840 Sft North Facing 1st Floor, Sft Price 4100/- at Kommadi, Madhurawada. Cont : 91773 68331, 81868 08531 [V- 562]

■ పెందుర్తి - సాయిరాం లే అవుట్‌లో వుడా 217 చ॥గ॥ N/F లో సెల్లార్ + 3 ఫ్లోర్స్ - ఫ్లోర్ వైజ్ 3 BHK - 1950 Sft ఫ్లాట్స్ అమ్మకం. & జంగాలపాలెంలో S/F కార్నర్ 200 గ॥ స్థలం అమ్మకం. ఫోన్ : 99638 53888, 98487 32785 [V-1165]

■ S/F, 3 Years old, 1500 Sft, 2 BHK Flat Fully Furnished, Near Bakkannapalem Bus Stop, Madhurawada. Cont : 99859 97544 [V-5229]

■ Flats for Sale. MVP Colony. 2BHK 1000 Sft, 1BH 700/300 Sft, West Facing, Car Parking, Lift, Direct Parties Only. 8919106114 [G-5291]

FOR SALE

■ లీజుకు ఇవ్వబడును. 30 ఆవులు, 150 గొర్రెలు మరియు 3000 నాటు కోళ్లు, 4 బోర్లు, 40 ఎకరాలలో షెడ్లు, నివాసానికి ఇల్లు కలదు. ఫోన్ : 63006 87546 [V-1227870]

HOUSE FOR SALE

■ Duplex Villas For Sale at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 98480 39898, 63029 64854 [V- 780413]

■ Group House, 950 Sq.Sft, Ground Floor with Car Parking, Sai Baba Temple Opp. Line, BC Road, Gajuwaka. Ph : 80962 05321 [V-791056]

■ పెందుర్తి దగ్గర జుత్తాడ మరియు అక్కిరెడ్డిపాలెంలో ఇండివిడ్యువల్ ఇల్లులు అమ్మకమునకు కలవు. లోన్ సౌకర్యం కలదు. సంప్ర : 89784 54855, 88856 57995 [V-5215]

■ పెందుర్తి, అక్కిరెడ్డి పాలెం 127 చ॥గ॥ 2 B/R రెడిటు ఆక్యుపై, కార్ పార్కింగ్ & 140 చ॥గ॥ G+1 కట్టి ఇవ్వబడును. S/F 30' రోడ్, లోన్ సౌకర్యం. ఫోన్ : 99493 47651, 85229 04114 [V- 791239]

■ ప్రహ్లాదపురం, సింహాచలం రోడ్ 132 చ॥గ॥ పెంకుటిల్లు అమ్మకం కలదు. సంప్ర: 7400111969 [G-5307]

LAND FOR SALE

■ 35 Cents Land @ Thagarapuvalasa Korada Main Road Facing 8 km From Thagarapuvalasa, 4.5 km From NH5 @ Raghu Eng.. College. Ph : 94929 31964 [V- 3184]

■ కొత్తవలస : 50 సెంట్లు, 20 సెంట్లు కమర్షియల్ స్థలం మరియు 2.6 ఎకరాలు మామిడి, టేకు తోట విశాఖ - అరకు రోడ్డులో గోల్డ్‌స్టార్ జం॥ నందు అమ్మకానికి కలదు. ఫోన్ : 95424 90752, 08913 561041 [V- 9691]

■ 30సెంట్లు అమ్మకానికి/ డెవలప్‌మెంట్‌కైనా ఇవ్వబడును. కె.కోటపాడు, వెంకన్నపాలెం రోడ్‌కి 200 Mtrs దూరంలో కలదు. సంప్ర: 8143407685 [G-784379]

LEASE

■ ఇల్లు లేదా Flats రెండు నుంచి నాలుగు లక్షల మధ్యలో Lease కు కావలెను. Prefer Town Kotha Road NAD. Whatsapp : 80990 17279 [V- 791785]

■ House For Lease Near Bullaya College 2 BHK, East Facing, 24 Hrs Water, Vastu, Pooja Room For Lease. Cont : 83747 67948 [V-9695]

PLOT FOR SALE

■ 200 Sqy (30x60) Size Site For Sale. 40ft Road, W/F, Per Sqyrs 8000/- at Jutthada Area, Pendurthi, VSP. Ph : 83090 98228 [V-791780]

■ గాజువాక, పెదగంట్యాడ, కణితిరోడ్, వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర వినాయక నగర్, ఉడా లే అవుట్‌లో 200 చ॥గ॥ల లో MIG Plot అమ్మకంనకు కలదు. ఫోన్ : 83400 78719, 91824 05110 [V-791851]

■ డైరెక్ట్ కంపెనీ సేల్ : వైజాగ్ తగరపువలసకు దగ్గరలో & పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న పరవాడ, అచ్యుతాపురం, దువ్వాడ దగ్గరలో VUDA ప్లాట్స్ స్పెషల్ ఆఫర్‌తో కలవు. ఫోన్ : 80086 54231 [V-9687]

■ తగరపువలస Y – జంక్షన్ డైరెక్ట్ నేషనల్ హైవే ఫేసింగ్ లోన్ సదుపాయం కలదు. VMRDA అప్రూవ్డ్ సంప్ర : 94406 01463, 80997 77156 [V-5240]

కమర్షియల్ స్పేస్ LEASE/RENT

విజయవాడకు 15 కి.మీ సమీపంలో 2 లక్షల SFT గల కమర్షియల్ స్పేస్ అద్దెకు ఇవ్వబడును. (SFT రూ. 16.99 పైసలు) విశాలమైన కారు పార్కింగ్ కలదు. RENT IS NEGOTIABLE ✆ 9014767835

■ గుర్ల హైవేకి 300 మీటర్ల దూరంలో 100 గజాలు, రూ.5,00,000/-. కేవలం రూ.3,20,000/- చెల్లించి మిగతాది నెలకి రూ. 15,000/- చొప్పున కట్టుకోవచ్చు. ఫోన్ : 91108 20789 [V-1467]

■ Parawada - Atchthapuram Road nr Desapatrunipalem res. vuda site & nr 6 Lane NH5 sites for Sale. Direct Owner. 7702212999 [G-5288]

■ 2లక్షలకే 100 చ॥గ॥ ఇంటి స్థలం ల్యాండ్ కన్వర్షన్‌తో దేవరాపల్లిలో కలవు. కొత్తవలస – అరకు హైవేకు సమీపంలో ప్లాట్స్ కలవు. ఫోన్ : 81215 32500 [V- 2284]

■ 2లక్షలకే 50 వేలకే ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు @ అనకాపల్లి, 5 లక్షలకే వుడా ప్లాట్లు @ కొత్తవలస. ఫోన్ : 88852 87788 [V- 791844]

■ భోగాపురం నేషనల్ హైవేకు అతి దగ్గరలో VMRDA గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ప్లాట్లు అమ్మకంనకు కలవు. ఫోన్ : 95429 23234 [V-770447]

■ వైజాగ్ తగరపువలస హైవేకి 3.5 కి.మీ.లో Nr. ఒక్రిడ్జ్ స్కూల్. 30 అ॥ రోడ్స్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో పంచాయితీ ప్లాట్స్ గ.6500/- మా కంటే తక్కువ ధరకు మరెవ్వరు ఇవ్వలేరు. ఫోన్ : 76718 73201 [V- 5250]

■ Bhodapuram Very Near to NH-16, Near Airport VMRDA Gated Community Venture Plots For Sale. Ph : 95429 23234 [V-770435]

■ VMRDA Approved LP లతో దొరతోట, భీమిలి, ఆనందపురం, నవరవల్లి, భోగాపురం మరియు అచ్యుతాపురంలలో ప్లాట్లు కలవు. బ్యాంకు లోను. ఫోన్ : 95531 77755 [V-1463]

■ సింహాచలంకి 5 కి.మీ., విశాఖ R.T.C కాంప్లెక్స్ 19 కి.మీ., ఆరిలోవ హెల్త్ సిటీ 8 కి.మీ., పెందుర్తికి 4 కి.మీ లలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు ఇండ్ల స్థలాలు. ఫోన్ : 77990 97519 [V-2241]

■ Prime Land in Dwarakanagar 390 Sq.yds (30x90) North Facing with Old Building. Cont : 79014 98199 [V- 9662]

■ అగనంపూడి సాయి హిల్స్ వుడా లే అవుట్‌లో 500 గజాలు ఫ్లాట్స్ అమ్మకం. 60 ఫీట్ రోడ్డు Opp : గేటెడ్ కమ్యూనిటీ విల్లా, APIIC ఇండస్ట్రియల్ జోన్, టాటా కేన్సర్ హస్పిటల్ దగ్గర. ఫోన్ : 94944 90968 [V- 9672]

■ విశాఖలో పరవాడ దగ్గర ఉడా అప్రూవ్డ్ లే అవుట్‌లో 40ft BT రోడ్డు, డ్రైనేజీ, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥ రూ.5800/-లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V- 1693]

■ దసరా బంపర్ ఆఫర్ రాజమండ్రిలో ఇండివిడ్యువల్స్, డూప్లెక్స్‌లు, విల్లాలు, ఓపెన్‌ప్లాట్లు మరియు అపార్ట్ మెంట్స్ గ్రూప్ హౌస్‌లు అతి తక్కువ ధరలో మా పర్యవేక్షణలో కట్టించి యివ్వగలము. "అగ్రిమెంట్ చేసుకునే ప్రతి ఒక్క కస్టమర్‌కి" ఎలక్ట్రికల్ బైక్ గిఫ్ట్‌గా ఇవ్వబడును. 80% లోను సదుపాయంకలదు. ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. ✆ : 84999 69606, 63030 35126 [R-5302]

■ 438 Sq.Yards for sale Northeast facing Plot no.88, Phase 1. S.no.24/16. Sidhardhanagar Layout. Pothi Namallayyapalem, Vizag - 41 DT. CP. Ph: 9740157179. [H-784653]

SITE FOR SALE

■ అనకాపల్లి జిల్లా చోడవరం వద్దాదికి అతి చేరువలో 100 గజాలు పంచాయితీ అప్రూవల్ మరియు కామన్ గెస్ట్‌హౌస్‌తో కలుపుకొని కేవలం 1,80,000/- మాత్రమే. ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే. ఫోన్ : 89196 47956, 85010 93538 [V-791834]

■ తాడిపూడి ఆంధ్ర రిజర్వాయర్‌కు చేరువగ ఆంధ్రా ఊటి అరకునకు కేవలం 45 ని॥ల ప్రయాణం 360 అడుగుల రాయ్‌పూర్ గ్రీన్‌ఫీల్డ్ NHకు దగ్గరగా రిసార్ట్ ఫామ్‌ల్యాండ్ చ॥గ॥ రూ.2500/-లు అమ్మకంనకు కలవు. సంప్ర: 9391912339, 7382491672 [S-1176649]

TO - LET

■ To - Let For Commercial / Office, 1800 Sft 2nd Floor, Near SBI Dwarakanagar, Main Road. Cont : 94942 40235, Visakhapatnam [V-791840]

■ To-Let for office Space in 2nd Floor of 600 Sft Highway Road Facing Gurudwara Junction, Seethammadara, Vizag. Ph: 9676767788. [H-784599]

■ 1000SFT గల (35x35) బిల్డింగ్ 1st ఫ్లోర్ అద్దెకు కలదు & 12x30 గల Shop అద్దెకు కలదు. Town Kotha Road, Visakhapatnam. Ph: 9885098236 [H-784964]

■ Gated 2000 sq.ft 4Bhk 4 bat Parks full CupBoards near VIMS Hosp NH-16 Call: 9494484488. [WB-30960]

WANTED COMMERCIAL SPACE

■ A Leading Private Sector Bank Requires Commercial Premises with 800 to 1000 S.Ft, Carpet area for Lease in Visakhapatnam at Following Locations: Balayya Sastry Layout, Collector Office Junction, Health City (Arilova), Beach Road (Kirlampudi layout), Pendurthi, Sampath Vinayak Temple Road. Sankar Matam Road, Urvasi Junction, Endada. Dondaparthy, Madhavdhara. Simhachalam Temple Road (Petrol Bunk Junction), Maddilapalem, Poorna Market. Contact Numbers: Ravisankar - 95156 00450 Shrinivas Bhosale - 89718 10072 . [C-790102]

WATER PROOFING

■ శుభప్రద వాటర్ ప్రూఫింగ్: స్లాబ్, బాత్రూమ్స్, సైడ్ గోడలు, ట్యాంక్స్, బిగ్రస్ లీకేజీలు అత్యాధునిక కెమికల్స్ టెక్నాలజీతో 10 సం. గ్యారెంటీతో చేయబడును. ఫోన్: 9949432476. [H-783131]

Services

■ ఆరాధ్య ఓల్డేజ్ హోమ్ & హోమ్ కేర్ సర్వీసెస్ సంస్థలో వృద్ధులను, బెడ్‌పేషెంట్లను చూసు కొనుటకు, సంపన్నుల ఇళ్ళల్లో పని చేయుటకు 20–40 ఏళ్ళ యువతీ యువకులను పంపించబడును. ✆ : 78160 90234, 87122 43181 [R-4936]

BUSINESS OFFER

■ BIG FUNDS against Lap, Viable Projects, NPA, Binding Properties, Industries, Institutions Sick Units & Take over. 9733522923, mail:vanguardoverseasgroups@gmail.com [HA-27375]

■ టైలరింగ్ & ఇతర చేతి వృత్తి పనులు, మెటీరియల్స్ ఇస్తాం. ఇంటి వద్దే పని చేసి ఇవ్వండి. నెల నెల ఆదాయం పొందండి. ఫోన్ : 90007 92363, 89856 36132 [V-770444]

■ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ కాకినాడ ఆవరణలో సోమవారం 26వ తేదీన తాజా ఎండిన చేపల డ్రైయర్ యంత్రాల ప్రదర్శన వివరాల కోసం సంప్రదించండి : జగన్ : 63743 86941. [P-1144886]

■ తక్కువ ఇన్వెస్ట్‌మెంట్‌తో అత్యధికమైన రాబడుల కోసం ఆకర్షణీయమైన మార్గం ద్వారా రోజువారి సంపద అందరికీ అవకాశం కలదు. ఇంట్రెస్ట్ ఉన్న వారు మావాట్సాప్ డీటెయిల్స్ పెట్టగలరు. 7396068910 [HA-27355]

■ Invest Forex Trading with Land Security Good Monthly Returns 9962111129. [IA-7026]

■ వెస్ట్రన్ గ్లోబల్ ట్రేడర్స్ జీరో మార్కెట్ రిస్క్ తో అత్యుత్తమ పెట్టుబడి ప్రణాళికలు ISO సర్టిఫైడ్ కంపెనీతో రోజువారి డబ్బు సంపాదించండి. ఫోన్ : 7288821115/1116. [HA-2712]

■ Wanted Sub Agencies for PL, BL, HL, LAP, Educational Loan, Life Insurance, Health & General Insurance ✆ 90002 11004, 79936 67444 [B-479]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 920]

HOMOEOPATHY

■ రాజా హోమియో క్లినిక్ : డా॥ రాజా సురేష్‌గారి కుమార్తె, డాక్టర్ రాజా నర్మద మానస, MD (Hom), MA (PSY), గారిచే క్లినిక్ తిరిగి ప్రారంభించబడింది. ద్వారకానగర్ టైమింగ్స్ : 9.30 am to 10.30 am వరకు. దండుబజార్ టిమింగ్స్ : 11 am నుంచి 1.00 pm మరియు సాయంత్రం : 5.30 నుంచి 8 pm వరకు. సంప్రదించండి. Ph : 98484 66760, 90368 77177, 0891-2569807 [V-1439]

OLD AGE HOME

■ వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరపి మరియు మీ ఇంటివద్దకే సేవలు. మురళీనగర్. సెల్: 96404 28395 [V- 791836]

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90108 92178 [V- 791837]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1468]

■ శ్రీ బాలాజీ GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగు పొరుగు వారికి ఎటువంటి దుర్వాసన, అసౌకర్యం లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 93838 [V-1458]

T.V. REPAIR

■ SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-791241]

■ 93901 94160 SK ఎలక్ట్రానిక్స్ Enggచే. మీ ఇంటి వద్దనే TV, LCD, LED, A/C, ఫ్రిజ్, వాషింగ్ మిషన్స్, మైక్రోఓవెన్, అన్ని కంపెనీలు రిపేరు చేయబడును. 5 సం॥లు వారంటీ. [V-5252]

Wanted

■ Constructions & Consultanancy కంపెనీలో పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్స్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్స్, (PA - TO - MD), హౌస్ కీపింగ్ కావలెను. సాలరీ అర్హత బట్టి, వయస్సు : 20సం॥ నుండి 35సం॥లోపు. హాస్టల్ వసతి కలదు. (Only Females), ఇంటర్వ్యూ : 28-09-2022. ఫోన్: 88862 22715 [V-778115]

■ A Reputed Real Estate Company Reqs.. 1) BM-1 M/F, Salary : 30k -50k., 5-10yrs Exp. 2) Team Heads-4 with Team, Salary : 20k + Commission. Ph : 81256 11444 [V-2412]

■ NRI ల తల్లిదండ్రులను మరియు వృద్ధులను వారి ఇంటివద్దనే వుంటూ వారి అన్ని పనులను చూసుకొనుటకు, కేర్‌టేకర్స్ ఆయాలు, హెల్పర్లు కావలెను. Sal : 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561 [B-485]



■ Wanted Staff Salesmen, Girls, Boys, Helper s in KURLON furniture Store at MVP, Yendada & Madhurawada. Cont : 62812 73775 [V- 9694]

■ విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు రిసెప్షనిస్టు (M), రూమ్‌బాయ్ (M) / హౌస్ కీపింగ్ (F) కావలెను. ఫోన్ : 92462 34599 [V-1176]

■ Wanted Receptionist, Teachers for Primary. Section Lower Hindi And Higher Section Maths And Science. Ph : 94909 90946, 90599 06929 [V- 5249]

■ ఫీల్డ్ సూపర్‌వైజర్స్ కావలెను : సెక్యూరిటీ, హౌస్‌కీపింగ్ సర్వీస్ అనుభవం ఉండాలి. జీతం : 18 వేలు. RSR జగదాంబ – CMR రోడ్, వైజాగ్. ఫోన్ : 77029 59468, 87904 11889 [V-196]

■ కంచరపాలెం @ Hotel Akshay Restaurant నందు పనిచేయుటకు వంట మాస్టార్ & బిర్యాని మాస్టార్ కావలెను. ఫోన్ : 90595 99299, 91777 26267 [V- 791839]

■ 1) మెస్‌లో పనిచేయుటకు వంట మనుషులు కావలెను. 2) సర్వీస్ చేయుటకు స్త్రీ, పురుషులు 3) కటింగ్ మాస్టర్ 4) అసిస్టెంట్ కావలెను. టైమింగ్స్ : 6 am to 4 pm. ఫోన్ : 81794 39944 [V-940]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో భోగాపురం, కొత్తవలస, అచ్యుతాపురం ఏరియాలలో మా సొంత ఉడా లే-అవుట్స్‌లో మార్కెటింగ్ చేయుటకు Male / Female కావలెను. జీతం (సప్పోర్ట్) + కమిషన్ టీంతో వర్క్ చేసిన వారికి ప్రాధాన్యత. ఫోన్ : 76720 16183 [V-1286]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థయందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. హౌస్‌వైఫ్స్, రిటైర్డ్, VRS, టీచర్స్ ఫుల్ / పార్ట్ టైం. (ఆడవారు మాత్రమే) సంప్రదించండి : పి.శ్రీదేవి. ఫోన్ : 94925 75803 [V- 1149]

■ వైజాగ్‌లో పనిచేయుటకు Female వార్డెన్, ఆయా మరియు Sales Persons (Part / Full Time) (M/F) కావలెను. ఫోన్ : 63041 68906 [V-9648]

■ సీతమ్మధారలో గల మెడికల్ షాప్‌లో పనిచేయుటకు 3సం॥లు మెడికల్ రిటైల్‌లో అనుభవం గల సేల్స్ బోయ్స్ / సేల్స్ గర్ల్స్ కావలెను. ఫోన్ : 98665 39693 [V-11251]

■ ★★ ₹ 2000/- GST లైసెన్స్‌తో ఫైనాన్స్/ కిరాణా / రియల్ ఎస్టేట్ కాల్ సెంటర్ జాబ్ ★ రోజు ఆదాయం ★ M/F 18 to 72, Govt. ఎంప్లాయీస్‌కు ఫైనాన్స్/హౌసింగ్ లోన్స్ సంప్ర: మ్యారేజ్ బ్యూరో ప్రసాద్, ✆ : 73823 72672 ★★ [R-803]

■ మింది, షీలానగర్, డాకుయార్డ్ వద్ద గొడౌన్స్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం : రూ.11,500/-. వయస్సు : 50 సం॥ల లోపు. ✆ : 97051 56111, 97051 56333 [R-219]

■ Wanted Two Wheeler Recovery Executives And Telecallers in Vizag Location. Salary + Incentives. Contact: 6281228990, 9154640086. [NA-10263]

■ Online work form Home Opportunity Looking for 5 Young & Dynamic People. Free Training Provided ✆ 90631 31132 [B-1613]

■ ప్రముఖ బ్యాంక్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ప్రదేశం : ద్వారకానగర్ (జనరల్ షిఫ్ట్) Night Shift పెదవాల్తేరు, సంప్ర. ✆ 99128 84305 [B-477]

■ విజయవాడలో ప్రముఖ A/c & కూలర్స్ రెంటల్ కంపెనీకి హెల్పర్స్, డోర్ డ్రైవర్లు, A/c టెక్నీషియన్స్ (28 సం॥లోపు) కావలెను. 18,000/– + రూమ్ + భోజనం + ఫ్రీ ట్రైనింగ్. ✆ 90800 44622. [B-1142254]

■ Wanted Faculty for Maths, Physics, Chemistry for IIT - NEET, Pendurthi, Visakhapatnam. Cont: 9110723438 [G-5257]

■ ప్రముఖ కేబుల్ సంస్థ వైజాగ్ నందు ఫీల్డ్ వర్క్ చేయుటకు వర్కర్స్ కావలెను.(Male) చదువు అవసరం లేదు, వ:8-40సం॥, జీ:10-15వేలు, భోజన వసతి+PF+ESI.✆ 8341024265, 9989895922 [G-782060]

■ త్రివేణి హోంకేర్,హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్‌ను చూసుకోవడానికి వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 18K. ఏజెంట్ కమీషన్. 3K. Ph: 9848571888, 7569955551 [H-783642]

■ Wanted Sales Executives/ Managers to Appoint Dealers For Building Material in AP. Dist. Person only Call: 7396869119, 9110747415 [HA-8381]

■ Wanted Telecallers (Male/ Female) Qualification: 10th, Age: 25 to 45 year , Ph : 7838145354. [HA-337]

■ కావేరి ఆగ్రో ప్రైవేట్ సంస్థ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్/ ఫుల్ టైమ్ వర్క్ చేయుటకు యువతి, యువకులు కావలెను. జీతం: 13-18 వేలు. సంప్ర: ఫోన్: 9631767312 / 7032265397. [HA-490]

■ Exports & Imports Experienced Managers Required For Reputed Company. Sal: 18-50k Based on Exp. Ph: 8885573046. [HA-424]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులిచ్చే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మహిళా ఆర్థిక సాధికారతే సీఎం లక్ష్యం



వైఎస్సార్ చేయూత పథకం చెక్కును లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ వెంకటలక్ష్మి

జి.మాడుగుల: మహిళలు ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక రామాలయం కళావేదిక వద్ద మూడో విడుత వైఎస్సార్ చేయూత కార్యక్రమం శనివారం జరిగింది. ముందుగా జ్యోతిప్రజ్వలన చేశారు. ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళా ఆర్థిక సాధికారతే లక్ష్యంగా అమ్మఒడి, చేయూత తదితర పథకాలను అమలు చేస్తున్నారన్నారు. మహిళాభివృద్ధికి బహుళజాతి సంస్థలతో ఎంవోయు ఒప్పందం చేసుకుందని, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీం కింద నిరుద్యోగ యువతీ యువకులకు వ్యాపారాల నిమిత్తం 35శాతం సబ్సిడీతో రూ.1లక్ష నుంచి రూ.10లక్షలు రుణాలు అందజేస్తున్నట్లు చెప్పారు. పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆమె కోరారు. మండలంలో వైఎస్సార్ చేయూత కింద 2,654మంది అక్కా చెల్లెలమ్మలకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.4,97,62,500లకు చెందిన చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం సుపరిపాలన అందిస్తూ పార్టీలకతీతంగా పథకాలు అమలుచేస్తుంటే టీడీపీ, జనసేన, సీపీఎం నాయకులు తప్పుడు ప్రచారాలు చేయడం సిగ్గు చేటని, ప్రజలు సరైన విధంగా బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, పాడేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మత్స్యరాస గాయత్రి, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఎంపీడీవో లోహిత్ జయసాగర్, తహసీల్దార్ అప్పలస్వామి, ఈవోపీఆర్డీ రమేష్, సీడీపీవో సువర్ణమ్మ, ఐకేపీ ఏసీ సత్యవతి, ఏపీఎం సుందరమ్మ, హెచ్‌ఆర్ ఫైనాన్స్ ప్రతాప్ నాయకులు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాలకు సందర్శకుల తాకిడి



కొత్తపల్లి జలపాతం వద్ద పర్యాటకులు

సాక్షి,పాడేరు : దసరా సెలవులు కావడంతో జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు సందర్శకుల తాకిడి పెరిగింది. పలు ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు ఏజెన్సీలో పర్యాటక ప్రదేశాలను శనివారం సందర్శించారు.దీంతో అనంతగిరిలోని బొర్రా గుహలు, కటికి జలపాతం, అరకులోయలోని పద్మాపురం గార్డెన్, గిరిజన మ్యూజియం, డుంబ్రిగుడ మండలంలోని చాపరాయి జలపాతం, పాడేరు మండలంలోని వంజంగి హిల్స్, డల్లాపల్లి, జి.మాడుగుల మండలంలోని కొత్తపల్లి జలపాతం, చింతపల్లి మండలంలోని తాజంగి రిజర్వాయర్, లంబసింగి, చెరువులవెనం వంటి పర్యాటక ప్రాంతాల్లో సందడి నెలకొంది. భవానీ మాలధారణ చేసిన భక్తులు పర్యాటక ప్రాంతాలు సందర్శిస్తూనే ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవం పాడేరు మోదకొండమ్మతల్లిని, బొర్రాగుహలులోని శివాలయాలను సందర్శించి పూజలు చేశారు.

అనారోగ్యంతో 9 నెలల పాప మృతి

రాజవొమ్మంగి : మండలంలోని ఏ వణకరాయి గ్రామానికి చెందిన ఎల్లెం స్నేహ లత (9నెలలు వయస్సు) అనే పాప అనారోగ్యం పాలై కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ శనివారం మరణించింది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎల్లెం విజయలక్ష్మి, సూరిబాబు దంపతులది ఏ.వణకరాయి గ్రామం. పురిటికోసం విజయలక్ష్మి అమ్మగారి ఊరు మండలంలోని శరభవరం పంచాయతీ, వణకరాయి గ్రామం వెళ్లింది. అక్కడ కాన్పు కష్టం కావడంతో నర్సీపట్నం సీహెచ్‌సీకు తరలించగా ఆపరేషన్ తరువాత జనవరి 7వ తేదీన పాప పుట్టింది. ఇటీవలే విజయలక్ష్మి పాపను తీసుకొని అత్తవారిల్లు అయిన ఏ. వణకరాయి గ్రామానికి వచ్చింది. కాగా ఆరోగ్యంగానే ఉన్న పాప సెప్టెంబర్ 21వ తేదీన అస్వస్తతకు గురైంది. ఆ పాపను జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మరణించింది. ఈ విషయంపై జడ్డంగి మెడికల్ ఆఫీసర్ సేవ సుజిని వివరణ కోరగా పాపకు ఒంట్లో బాగా లేదని, రొంప దగ్గుతో బాధపడుతోందని తల్లిదండ్రులు వారం రోజుల కిందట జడ్డంగి పీహెచ్‌సీకు తీసుకొని రాగా చికిత్స చేసి పంపామన్నారు. అప్పుడు పాప బాగానే ఉందని, ఇంతలోనే పాప కళ్ళు తేలవేసిందని కుటుంబీకులు చెబుతున్నారని తెలిపారు. పాపకు వేరే ఆరోగ్యలోపం వుండవచ్చని, కాకినాడ జీజీహెచ్‌లో టెస్టులు పూర్తయ్యాయి.. ల్యాబ్ రిపోర్టులు వచ్చిన తరువాత మరణానికి కారణం తెలుస్తుందని అన్నారు.

ప్రకృతి సాగుతో ఆర్థికాభివృద్ధి

రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్



గిరిజన రైతులతో మాట్లాడుతున్న రైతు సాధికార సంస్థ అధికారులు, విదేశీయులు

డుంబ్రిగుడ: ప్రకృతి పద్ధతిలో సాగు చేపట్టి గిరిజన రైతులంతా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని సాగర పంచాయతీ కిల్లోగుడ గ్రామంలోని ప్రకృతి వ్యవసాయం ద్వారా ఎకరానికి రూ.లక్షకుపైగా ఆదాయం సాధిస్తున్న గిరిజన రైతులతో శనివారం ముఖాముఖీగా మాట్లాడారు. ఏడాది పొడవునా సీజన్ వారీగా అన్ని రకాల పంటలను సాగు చేయాలని తెలిపారు. దీనివల్ల దిగుబడులు పెరుగుతాయని చెప్పారు. అనంతరం సంజీవిని సంస్థ నిర్వహిస్తున్న దేశీయ విత్తనాల బ్యాంకును పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ రీజినల్ మేనేజర్ భాస్కరరావు, రిసోర్స్ పర్సన్ దేవుళ్లు పాల్గొన్నారు.

విదేశీ బృందం పర్యటన విజయవంతం

మండలంలోని రెండు రోజుల పాటు నిర్వహించిన విదేశీ బృందం పర్యటన విజయవంతమైంది. జర్మనీకి చెందిన కె.ఎఫ్.డబ్ల్యూ బ్యాంకు ప్రతినిధులు హైరీష్ ఆర్డర్, శరవణ్, వైఎస్సార్ జిల్లా మేనేజర్ మోహనరావు పాల్గొన్నారు. గిరిజనులు చేస్తున్న ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ రాష్ట్ర అధికారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

మహిళా కార్యదర్శిపై చేయి చేసుకోబోయిన సర్పంచ్

పోలీసులకు టీపీ వీడు సచివాలయ సిబ్బంది ఫిర్యాదు



నిరసన తెలుపుతున్న సచివాలయ సిబ్బంది

ఎటపాక: మండలంలో తోటపల్లి మహిళా కార్యదర్శిపై టీపీ వీడు టీడీపీ మద్దతు సర్పంచ్ అసభ్యపదజాలంతో దురుసుగా ప్రవర్తించడమే కాకుండా చేయి చేసుకోబోయారని టీపీ వీడు సచివాలయ సిబ్బంది శనివారం ఎటపాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిబ్బంది తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సర్పంచ్ మోసం రాజులు గ్రామంలోని కొందరితో కలిసి సచివాలయానికి వచ్చారు. ఇంటి పన్నులకు సంబంధించిన లెక్కలు తనకు వెంటనే తెలపాలని డిమాండ్ చేశారు. అయితే తనకు కొన్నిరోజులు సమయం ఇస్తే అన్ని లెక్కలు రికార్డు పరంగా వివరిస్తానని మహిళా కార్యదర్శి తెలిపారు. కోపగించుకున్న సర్పంచ్ ఆ సమయంలో భోజనం చేస్తున్న మహిళా సిబ్బందిని దూషిస్తూ వారి బ్యాగులను సోదా చేశారు. దీంతో తన వద్ద ఉన్న రికార్డును కార్యదర్శి తీసుకువచ్చి సర్పంచ్‌కు ఇచ్చేశారు. ఇంత వరకు లేదని చెప్పి ఇప్పుడు ఎలా ఇచ్చావంటూ సర్పంచ్ ఆగ్రహించారు. ఆ సమయంలో మహిళా కార్యదర్శిని కొట్టేందుకు ప్రయత్నించినట్టు సిబ్బంది తెలిపారు. గతంలో కూడా పలుమార్లు తమపై సర్పంచ్ దురుసుగా ప్రవర్తించి, మానసికంగా ఇబ్బంది పెట్టినట్టు తెలిపారు. విధులు నిర్వహించలేక పోతున్నామన్నారు. సర్పంచ్‌కు వ్యతిరేకంగా సచివాలయం ముందు సిబ్బంది నిరసన తెలిపారు.

ట్రాక్టర్ సీజ్

రాంబిల్లి : పంచదార్ల వద్ద శనివారం అక్రమంగా కంకర తరలిస్తుండగా ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ దీనబంధు తెలిపారు. అప్పారాయుడుపాలెం రోడ్డును ఆనుకొని అనధికార లేఅవుట్‌లో కంకర కుప్పలు వేస్తున్నట్టు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. సీజ్ చేసిన ట్రాక్టరును గనులశాఖ అధికారులకు అప్పగిస్తామని తెలిపారు. పంచదార్ల వద్ద అక్రమంగా కంకర తవ్వకాలు జరిపి అనధికార లేఅవుట్లకు తరలిస్తున్నారని పలువురు గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

టెండరు ప్రకటన

అల్లూరి సీతారామరాజు జిల్లా, ఐ.టి.డి.ఎ., రంపచోడవరం పరిధిలో గల ఆశ్రమ పాఠశాలలకు మరియు వసతి గృహములకు టెండరు ప్రక్రియ ద్వారా కూరగాయలు, పండ్లు, పాలు, చికెన్ మరియు గుడ్లు సరఫరా చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. ఆశ్రమ పాఠశాలలకు టెండరు వేయువారు ఉప సంచాలకులు(గి.సం), ఐ.టి.డి.ఎ., రంపచోడవరం వారి కార్యాలయం నుండి ఒక్కొక్క టెండరునకు రూ.500/- నగదు చెల్లించి టెండరు షెడ్యూలును తేది:25.09.2022 నుండి 29.09.2022 సాయంత్రము 4.00 గంటల వరకు పొందవచ్చును. పూర్తి చేసిన టెండరు షెడ్యూల్సు ది:30.09.2022 తేది ఉదయము 10.00 గంటలలోపు ఉప సంచాలకులు (గి.సం), ఐ.టి.డి.ఎ., రంపచోడవరం వారి కార్యాలయమునందు ఉంచబడిన టెండరు బాక్సులలో వేయవలెను. అదే రోజు తేది: 30.09.2022 ఉదయం 11.00 గంటలకు టెండరు దారుల సమక్షములో సీల్డు వేసిన టెండర్లు తెరవబడును. పూర్తి వివరములకు ఉప సంచాలకులు(గి.సం), ఐ.టి.డి.ఎ., రంపచోడవరం వారి కార్యాలయములో సంప్రదించవలెను.

పథక సంచాలకులు అధికారి,
ఐ.టి.డి.ఎ., రంపచోడవరం, అల్లూరి సీతారామ రాజు జిల్లా

క్లుప్తంగా

ట్రైకార్ చైర్మన్ పరామర్శ



ఉపాధ్యాయుడిని పరామర్శిస్తున్న ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు, తదితరులు

కొయ్యూరు: రాజేంద్రపాలెంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఉపాధ్యాయుడు సీదరి సన్యాసిరావును రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు శనివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్యం పడొద్దని, త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎంపీటీసీ అప్పారావు, సత్యనారాయణ, సర్పంచ్ గోపాల్, టెలికామ్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు త్రినాథ్, సత్యనారాయణ, సూరిబాబు, వెంకటరావు, నర్సి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

గంగవరం : పిడతమామిడి ఎంపీపీ పాఠశాలలో నాడు-నేడు పనులను సర్పంచ్ మరిడమ్మ శనివారం పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని సూచించారు. హెచ్ఎం కృష్ణ సిబ్బంది ఉన్నారు.

ఎమ్మెల్యే ధనలక్ష్మి పరామర్శ



కామేష్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి కో-ఆప్షన్ మెంబర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు అడపా కామేష్‌ను రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి శనివారం పరామర్శించారు. కామేష్ తల్లి అచ్యుతాంబ ఇటీవల అస్వస్థతకు గురై రాజానగరంలోని జీఎస్ఎల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆస్పత్రికి వెళ్లి కామేష్‌ను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. కాగా రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కూడా కామేష్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు.

సారా బట్టీలపై దాడులు



స్వాధీనం చేసుకున్న పులుపు

అనంతగిరి: చిలకలగెడ్డ పంచాయతీ దాసరితోట గ్రామ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, గ్రామ సమీపంలోని గెడ్డను ఆనుకుని నిర్వహిస్తున్న సారా బట్టీలపై ఎస్ఈబీ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం దాడులు చేపట్టారు. 3800 లీటర్ల పులుపును ధ్వంసం చేశారు. అనంతరం యువకులు సారా నిర్మూలనకు కృషి చేస్తామని, ప్రతిజ్ఞ చేశారు. డీటీఎఫ్ సీఐ కూర్మారావు, ఎస్ఈబీ ఎస్ఐ దాస్, యువకులు పాల్గొన్నారు.

వరద బాధితులకు చీరల పంపిణీ



చీరలు అందజేస్తున్న ట్రస్టు ప్రతినిధులు

కూనవరం: ఇటీవల సంభవించిన గోదావరి వరదల్లో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన సుమారు 620 మంది వరద బాధిత కుటుంబాలకు తాటిపల్లి సేవా ట్రస్టు, కొత్తగూడెం వికాస తరంగిణి సంస్థలు సేవా కార్యక్రమాన్ని నిర్వహించాయి. తెలంగాణ రాష్ట్రం కొత్తగూడెం ప్రాంతానికి చెందిన వసుంధర సుమంగళి ఆధ్వర్యంలో మండల పరిధిలోని టేకులబోరులో-150 కుటుంబాలకు, శబరి కొత్తగూడెంలోని- 300, వీఆర్ పురం మండలం ధర్మతాళ్ల గూడెంలో-165 కుటుంబాలకు శనివారం చీరలు పంపిణీ చేశారు. తాడిపల్లి శంకర్‌బాబు, విశ్వంబాబు, రోహిత్, కై లాసల చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. బి.రేవంత్, జి.రమాదేవి, కల్పన, లక్ష్మణరావు, పూర్ణచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ అభివృద్ధికే ప్రాధాన్యం

పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



గొద్దుబూసులు గ్రామంలో గడప గడపకు కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరిస్తున్న ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

జి.మాడుగుల: రాష్ట్రంలో గిరిజనాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని వైఎస్సార్‌సీపీ ఎఎస్సార్ జిల్లా అధ్యక్షురాలు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. మండలంలో కర్నికలంక, సింగర్బ, గొద్దుబూసులు గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆయా గ్రామాల్లోని 152 గడపలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో గిరిజనుల నుంచి విశేష స్పందన లభించింది. గిరిజన మహిళలు ఆమెకు పూల మాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామస్తులు, మహిళలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరును, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత, అమ్మఒడి, రైతు భరోసా తదితర పథకాలు సక్రమంగా , సకాలంలో అందుతున్నాయని, ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే ముందు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామాల్లో తాగునీరు, సాగునీరు, పోడు భూములకు పట్టాలు, కమ్యూనిటీ హాల్, పాఠశాలకు మరమ్మతులు, ప్రహరీ, కిచెన్ షెడ్, డ్రైనేజీలు ఏర్పాటు వంటి సమస్యలు ఆమె దృష్టికి తీసుకురావడంతో, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఏజెన్సీలో అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యమిస్తోందని, అధిక నిధులు మంజూరు చేస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు, జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, పాడేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గాయత్రి, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచ్‌లు రాంబాబు, హనుమంతరావు, కొండమ్మ, కొండబాబు, ఎంపీటీసీలు సన్యాసిదొర, లక్ష్మి, ఈవోపీఆర్డీ రమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్‌కుమార్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మత్స్యకొండం నాయుడు, నాయకులు గంగరాజు, రామకృష్ణ, కొండబాబు, బాబూరావు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు



హెచ్ఎంను సన్మానిస్తున్న హలియాయరాణి, సుధాకర్

కొయ్యూరు: గురువులు సమాజానికి మార్గదర్శకులని, పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటారని చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జల్లి హలియారాణి అన్నారు. కొమ్మిక ఆశ్రమ పాఠశాల హెచ్ఎం సంధ్య ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా కలెక్టర్ నుంచి అవార్డు అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఆమెను హలియారాణి తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అరకు జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం



వలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేస్తున్న వైస్ ప్రిన్సిపాల్ పద్మలత, అధ్యాపకులు

సాక్షి, పాడేరు: జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) వ్యవస్థాపక దినోత్సవానికి అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల, పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలందించిన వలంటీర్లతో పాటు వివిధ పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లను ఆయా కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌లు కె.పద్మలత, టి.ఎస్.రసూల్, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజారావు, పీవోలు విజయలక్ష్మి, నాగబాబు, గౌరీశంకరరావు, రమేష్ తదితరులు అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్‌లు మాట్లాడుతూ ఏజెన్సీలో ఎన్ఎస్ఎస్ యూనిట్లు విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఉత్తమ సేవలందిస్తున్నారని, వారికి అభినందనలు తెలిపారు. అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎండీ లక్ష్మణ్

జి.మాడుగుల: సొలభం పంచాయతీ వై.రచ్చపల్లిలో గిరిజన రైతు నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై శనివారం అవగాహన కల్పించారు. సంస్థ ఎండీ లక్ష్మణ్ మాట్లాడుతూ రసాయన ఎరువులకు దూరంగా ఉండి, ప్రకృతి సాగుతో రైతులు లాభాలు పొందవచ్చన్నారు. కషాయాల గురించి వివరించారు. డిసెంబర్ 90 శాతం సబ్సిడీపై కూరగాయల విత్తనాలు అందజేయనున్నట్టు తెలిపారు. సంస్థ అధ్యక్షుడు బాబూరావు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంస్థతో వ్యవసాయాభివృద్ధి

హుకుంపేట: రైతు ఉత్పత్తిదారుల సంస్థల చేయూతతో గిరిజన రైతులు వ్యవసాయాభివృద్ధి సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి సరోజిని అన్నారు. మండల కేంద్రంలోని నాబార్డు ఆర్థిక సాయంతో జాగృతి సంస్థ ఆధ్వర్యంలో వనపల రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటైంది. ఈ మేరకు సంస్థ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏవో సరోజిని మాట్లాడుతూ నాబార్డు ఆర్థిక సహాయంతో జాగృతి సంస్థ ఆధ్వర్యంలో వనపల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ద్వారా వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. వార్షిక నివేదిక, రైతుల ప్రయోజనాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ ఏడాది ఉద్యానవన శాఖ ద్వారా కలెక్షన్ సెంటర్ నిర్మాణాలను రూ.15లక్షలతో చేపట్టాలని, వనపల ఎఫ్‌పీసీ ద్వారా మార్కెటింగ్‌కు రూ.10లక్షలతో వాహనం కొనుగోలు చేయాలని, పసుపు బాయిలర్ యూనిట్లు ఏర్పాటు చేయాలని సభ్యులు తీర్మానించారు. అనంతరం పాలకవర్గ ఎన్నికను నిర్వహించారు. వనపల ఎఫ్‌పీసీ చైర్మన్‌గా మత్స్య కొండబాబు, వైస్ చైర్మన్ మత్స్యరాజు, సభ్యులను ఎన్నుకున్నారు.

ప్రకృతి సాగుతో అధిక దిగుబడులు



రైతు ప్రయోజనాల కరపత్రాలను విడుదల చేస్తున్న సంస్థ ప్రతినిధులు

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి

ఎటపాక: పురుషోత్తపట్నంలో ఈ-క్రాప్ నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆదినారాయణ మాట్లాడుతూ రైతులు సాగుచేస్తున్న పంటలకు తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేసుకోని, ప్రభుత్వ పథకాలు పొందాలని కోరారు. ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి, తదితరులున్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అవగాహన



నడింపాలెంలో మాట్లాడుతున్న సీఐ స్వామినాయుడు



సీలేరులో అవగాహన కల్పిస్తున్న సీఐ అశోక్‌కుమార్



రాజవొమ్మంగిలో విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ గోపీనరేంద్రప్రసాద్

కొయ్యూరు/సీలేరు/ముంచంగిపుట్టు/గంగవరం/రాజవొమ్మంగి: ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలు, రుణయాప్‌ల అప్రమత్తత, ట్రాఫిక్ నిబంధనలపై సీఐలు, ఎస్ఐలు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రుణయాప్‌ల మాయలో ఎవరు పడొద్దని సూచించారు. ఓటీపీ పేరుతో వస్తున్న మెసేజ్‌లకు స్పందించి, వ్యక్తిగత, బ్యాంకు సమాచారాన్ని తెలియజేయవద్దన్నారు. ఆన్‌లైన్ ఇన్‌స్టాంట్ లోన్ యాప్‌లకు ఆకర్షితులు కాకుండా అప్రమత్తంగా ఉండాలని, రుణాలు తీసుకునే విషయంలో నేరుగా జాతీయ బ్యాంకుల్ని ఆశ్రయించడం శ్రేయస్కరమని చెప్పారు. ఇందులో భాగంగా కొయ్యూరులోని నడింపాలెంలో శుక్రవారం రాత్రి ఎస్ఐ స్వామినాయుడు పర్యటించి, గిరిజనులు సారా, గంజాయికి దూరంగా ఉండాలన్నారు. సీలేరులో జీకే వీధి సీఐ అశోక్‌కుమార్ పర్యటించారు. వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపవద్దని సూచించారు. ఎంపీటీసీ సాంబమూర్తి, వైస్ సర్పంచ్ ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు. ముంచంగిపుట్టులో ఎస్ఐ రవీంద్ర ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏఎస్ఐ తిరుపతిరావు, సిబ్బంది ఉన్నారు. గంగవరంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు ఎస్ఐ బి.చినబాబు దిశ యాప్, కేరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ కృష్ణ తదితరులున్నారు.రాజవొమ్మంగి ఏపీ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ, ఉన్నత విద్య తదితర అంశాలను ఎస్ఐ గోపీ నరేంద్రప్రసాద్ వివరించారు.

అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి నిధులు



అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సీడీపీవో లక్ష్మిదేవి

గూడెంకొత్తవీధి : మండలంలోని పాతవీధి, లోతుగెడ్డ గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి ఎంపీపీ కుమారి, సీడీపీవో లక్ష్మీదేవి శనివారం భూమిపూజ చేశారు. వారు మాట్లాడుతూ నాడు-నేడు ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం, ఫర్నీచర్ కొనుగోలుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. త్వరలో భవన నిర్మాణ పనులు పూర్తిచేసి అందుబాటులోకి తెస్తామన్నారు. అంగన్‌వాడీల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచులు సుభద్ర, ప్రియాంక, ఎంపీటీసీ రాజేశ్వరి, సూపర్‌వైజర్ వలసమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

గూడెంకొత్తవీధి: వెదురుపల్లిలో బోర్‌వెల్ పనులను వైస్ ఎంపీపీలు ఆనంద్, దేముడు తదితరులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎంపీటీసీ సభ్యులు నాగమణి, కాసులమ్మ, సరస్వతి, భీమరాజు, కృష్ణమూర్తి, రాజులమ్మ, నేత ప్రసాద్ పాల్గొన్నారు.

కొయ్యూరు: ఆర్.కొత్తూరు పంచాయతీ మల్లవరంలో శనివారం జల్‌జీవన్ మిషన్ ద్వారా బోరు ఏర్పాటుపనులకు వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. నేతలు అచ్చిరాజు, నాయుడు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఆత్మీయ సన్మానం



జెడ్పీటీసీ బేబిరత్నంను సన్మానిస్తున్న జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు తదితరులు

గంగవరం: జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా కాకినాడ జెడ్పీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఏ.బేబి రత్నాన్ని జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు, సీఈవో ఘనంగా సన్మానించారు.



వీర్రాజును సన్మానిస్తున్న సహచర ఉద్యోగులు

రాజవొమ్మంగి: స్థానిక సబ్‌పోస్టాఫీస్‌లో డాక్‌సేవక్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన గండి వీర్రాజును సహచరులు శనివారం ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. సబ్ పోస్టు మాస్టారు ప్రసాద్, సిబ్బంది సీతారామరాజు, సుబ్బరాజు, రమణ, అప్పలకొండ, ఆనంద్ తదితరులున్నారు.

సమావేశంలో సమస్యల వెల్లువ



మాట్లాడుతున్న జెడ్పీటీసీ జ్యోతి

రాజవొమ్మంగి: కాకినాడ జిల్లా పరిషత్‌లో శనివారం జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో మండలంలో నెలకొన్న సమస్యలను జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి వెల్లడించారు. రాజవొమ్మంగి-ఏలేశ్వరం రోడ్డు సమస్యను ప్రస్తావించారు. దీనిపై జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు, ఆర్అండ్‌బీ ఎస్సీ స్పందించి వారం రోజులు రోడ్డు ప్రారంభిస్తామన్నారు. జడ్డంగి పీహెచ్‌సీకి ప్రహరీ, 108 సేవలు కాకినాడ వరకు విస్తరించాలని జెడ్పీటీసీ కోరారు.

ఆర్ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తులు

చింతపల్లిరూరల్: స్థానిక ఆర్ఐటీఐలో మూడవ విడత ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ రాజారావు తెలిపారు. మొదటి సంవత్సరం, 2022-24 రెండు సంవత్సరాల కోర్సుకు సంబంధించి ఆసక్తి గల విద్యార్థులు 27లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.

బీజేపీ నేతల బైక్ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న నేతలు

పాడేరు రూరల్: బీజేపీ ప్రజాపోరు యాత్రలో భాగంగా హుకుంపేట నుంచి పాడేరు వరకు బీజేపీ నాయకులు చేపట్టిన బైక్ ర్యాలీలో పార్టీ జాతీయ కార్యదర్శి సునీల్ దియోదర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాజారావు, ఉమామహేశ్వరరావు, శాంతికుమారి, మత్స్యకొండబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏపీసీసీ డెలిగేట్‌గా సత్తిబాబు నియామకం

అడ్డతీగల: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ డెలిగేట్‌గా అడ్డతీగలకి చెందిన దంగేటి సత్తిబాబుని నియమించారు. విజయవాడలోని ఏపీ భవన్‌లో ఏపీసీసీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశంలో తనను ఏపీసీసీ డెలిగేట్‌గా నియమించినట్టు సత్తిబాబు తెలిపారు. ఈ మేరకు ఆయన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేసినట్టు ప్రకటించారు.

టీడీపీ నేతల తీరుపై ధ్వజం

కొయ్యూరు: టీడీపీ నేతల తీరుపై ఆదివాసీ జేఏసీ నేతలు శనివారం ధ్వజమెత్తారు. జేఏసీ నేత కొర్రా నీలకంఠం విలేకరులతో మాట్లాడుతూ ఎవరో రాసిన స్క్రిప్ట్‌లను చదువుకునేది టీడీపీ నేతలని, వాటిని తయారు చేయాల్సిన అవసరం తమకు లేదని ఆయన స్పష్టం చేశారు.

సీపీఎం నేతల ధర్నా

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలోని వారపు సంతలో శనివారం సీపీఎం నాయకులు ధర్నా చేశారు. నాయకుడు భీమరాజు మాట్లాడుతూ ధరల నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు



కొయ్యూరు: మావోయిస్టులకు వ్యతిరేకంగా శనివారం పలు గ్రామాల్లో పోస్టర్లు వెలిశాయి.రాజేంద్రపాలెం, కొయ్యూరు, బూదరాళ్ల, రేవళ్ల, మంపలో అల్లూరి ఆదివాసీ యువజన సంఘం పేరిట దర్శనమిచ్చాయి. మావోయిస్టులు సెల్ టవర్లను పేల్చివేయడం ద్వారా అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, రోడ్లు పనులు జరగనీయకుండా పొక్లెయిన్‌లను తగులబెడుతున్నారని పోస్టర్‌లో పేర్కొన్నారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన మావోయిస్టులు గిరిజన గ్రామాలకు రావద్దని పేర్కొన్నారు. గిరిజన ప్రగతికి అవరోధం కలిగించవద్దని పోస్టర్‌లో ముద్రించారు.

విద్యార్థుల చదువుపై శ్రద్ధ

గంగవరం: టేకులవీధి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ఎంఈవో మల్లేశ్వరరావు శనివారం సందర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సెలవుల అనంతరం పాఠశాలకు పంపాలన్నారు.